# కావేరి

శ్రీ యం. వి. రమణారావు

రామేశ్వరరావు బి. ఏ. చదవడానికి మెడ్రాస్ ట్రైన్ ఎక్కాడు. ఆ కంపార్టుమెంటులోనే కావేరికూడా ఫర్దర్ స్టడీస్ కోసం మెడ్రాస్ వెడుతోంది. దూరప్రయాణంచేత యిద్దరికీ పరిచయం కలిగింది. మెడ్రాస్‌ని గురించి కొంత సంభాషణ జరిగింది. సెంట్రల్ స్టేషనులోదిగి దగ్గిరగావున్న హోటల్లో బసచేసారు. వారంరోజులు గడిచాయి. రామేశ్వరరావు వూహాసౌధాలు నిర్మిస్తున్నాడు. మర్నాడు కావేరి కాలేజీ హాస్టలులో చేరింది. తరవాత యిద్దరూ కలుసుకోడానికి వీలులేకపోయింది. ఎదురుపడ్డా చూపులుమాత్రమే కలిసేవి. రెండు సంవత్సరాలు తుర్రుమన్నాయ్.

పరీక్షలయి సెలవులొచ్చాయి. ఎవరిళ్ళకి వారు వెళ్ళిపోయారు. రామేశ్వరునికి ఆమెను చూడకుండా ఉండడం కష్టమైంది. పోనీ వుత్తరంవ్రాసి చూద్దామని హోటల్లో తనతో ఆమె చెప్పిన విషయాన్నిబట్టి వూహించి వుత్తరం రాశాడు. సమాధానం రాలేదు. మూడునెలలు గడిచాయి. కాని ఏం లాభం?

కావేరి మంచి రూపవతి. చామనచాయ దేహం. కళ్ళూ, ముక్కూ చక్కగా వుంటాయి. బి. యే. ప్యాసయింది. తల్లితప్ప వేరే దిక్కులేదు. తండ్రి నాలుగేళ్ళయిపోయాడు. తండ్రి గడించిన ఆస్తిలో తల్లి లేక లేక పుట్టిన బిడ్డని పెద్ద చదువు చదివించింది. ఆరోజుల్లో ఆమె కావేరికి పెళ్ళిప్రయత్నాలు చేస్తోంది. చదువుకున్న పిల్లనీ, దిక్కులేనిదనీ, ఎవరూ పెళ్ళాడడానికి సాహసించలేదు. చివరికి ప్రక్కవూళ్ళోవున్న నేటివ్ డాక్టరు పెళ్ళాడతాడు. ఆయనపేరు విశ్వనాథం. ముక్కోపి. వట్టి అనుమానం మనిషి. చీటికీమాటికీ తొక్కిన తాచులాగ రేగుతూంటాడు. పెళ్ళాం చదువుకున్నదని, యింటి బాధ్యత తెలీదంటూ, ప్రతివిషయంలోను కలుగజేసికొని రాజిరంపాన పెడతాడు. అవసరమైనా లేకపోయినా అస్తమానూ పిలుస్తూంటాడు. కాపురానికి వచ్చిన తరవాత రెండునెలల్లోను అది చెయ్యి, ఇది చెయ్యి, అది ఇల్లాగ, ఇది అల్లాగ అంటూ ఎముకలు కొరుకుతాడు. అడ్డమైన చాకిరీ ఆమెచేత చేయించేవాడు. పాపం! కావేరి డాక్టరుగారి ప్రతాపంవల్ల చిక్కి శల్యమయింది. ఇంటోంచి బయటికి వెళ్ళనివ్వడు, పైగా చిక్కిపోతున్నావు అని యేవో మందులూ మాకులూ మింగమంటాడు.

ఆదినించీ ఆయింట్లో దాసిపనిచేస్తున్న సత్యం అనే ఆవిడ వుంది. దానికి, డాక్టరు సాబ్‌కి చాలా చుట్టరికం అని వూళ్ళోఅందరికీ తెలిసింది. దానికదివరకే యిద్దరు విటులున్నారు. ఒక జట్కాబండివాడు, ఒక కారు డ్రైవరు. యీకడగండ్లన్నీ అత్తగారికి తెలిసి పరిగెత్తుకొచ్చింది. నీళ్ళాచూడలేదు. రెండోరోజు రాత్రి ఆవిడ యేదో అల్లుణ్ణి మందలించబోయింది. కోపం పట్టలేక వీధిగుమ్మంలోకి ఒక్కతోపు తోసేసి తలుపువేసేశాడు. దీనికంతా పురెక్కించింది ఆ సత్యమే.

అత్తగారు మెట్లమీదనే ప్రాణం విడిచింది. ఆశవాన్ని వూరిబయట పాడుదేవాలయంలో పారేయమని విశ్వనాథానికి సలహాయిచ్చింది సత్యం. పెళ్ళానికి తెలియకుండా గదిలోపెట్టి తాళం నొక్కించింది.

కావేరికి జీవితం దుర్భరమైంది. తల్లిని బయటికినెట్టి హింసించాడని నిలువునా నీరయింది. ప్రతిక్రియ యోచించి లాభంలేక పోయింది. చివరకు ఆత్మహత్య చేసుకుందామనుకుంది. ఈసమయంలో ఈవిణ్ణి బలాత్కరించడానికి ప్రత్యక్షమయ్యాడు విశ్వనాథం. ఒకతోపుతో బయటకువచ్చి కుర్చీమీద పడ్డాడు. తలచితికి నెత్తురుకారింది. నిర్భయంగా తెల్లారిగట్ల పాలాలగట్లంట రైలుపట్టాల దగ్గిరికి వచ్చింది. అప్పుడే ప్యాసంజర్ ట్రైన్ నిప్పులు కక్కుతూ వస్తోంది.

దూరంగా పొగమంచులో ఎవరో వ్యక్తి రైలువైపు వేగంగా వస్తోంది. క్షణం దాటితే మనదికాదు. చూచాడు గార్డు. సరిగ్గా కావేరిని తాకి రైలాగిపోయింది. గార్డు లాంతరు పట్టుకొని పరిగెత్తుకుంటూవచ్చాడు. చూచాడు. వ్యక్తి తనకు పరిచితురాలే. ఎవరు? కావేరా? స్పృహతప్పి అడ్డుగాపడియున్న వ్యక్తి తనతో రైల్లోవచ్చి మెడ్రాస్‌లో చదువుకున్న కావేరే?

మెడ్రాస్ రైల్వే ఆసుపత్రిలో చేర్చాడు, తను స్వయంగా ఉపచారంచేస్తూ, వారం రోజులు గడిచాయి. కావేరి కళ్లుతెరచి తన పక్కని కూర్చున్న రామేశ్వరరావుని చూచింది. తన జీవితమంతా విప్పిచెప్పింది. చేతులు పట్టుకొని మరేమి భయపడకన్నాడు.

మర్నాడు టీ దగ్గర పేపరు చూస్తున్నాడు అందులో అయిదవ పేజీలో ఇలా వుంది. "రాజంపేట నేటివ్ డాక్టరు అత్తగారిని మరణమునకు గురిచేసినందున, సెషన్సురిలో విచారణచేసి యావజ్జీవ కారాగార శిక్ష విధించినారు. ఇందుకు ప్రోత్సాహం ఇచ్చిన డేసీ శత్యమున్నూ, మరి యిద్దరినిన్నీ రెండాసి సంవత్సరములు కఠినశిక్ష విధించినారు. కాని ఇంతవరకూ ఆయన భార్య కావేరి కనబడలేదు."


# జయవశీకరణి

## అదృష్ట యంత్రము



భగవానుని కృప ననుసరించి ఈ యంత్రము శాస్త్ర నిబంధనల ననుసరించి తయారు చేయబడినది. ఇది ధరించుటవలన దురదృష్టము, దరిద్రము మొదలైన యీతి బాధలు తొలగి జీవితము సుఖవంతము, అభివృద్ధికరము అయి, తలపెట్టిన కార్యము జయముపొంది, మీ వృత్తిలో లాభము, మీ పైవారి సహాయము, దావాలలో విజయము, పరీక్షలలో నెగ్గుట, కుటుంబములో సఖ్యత మున్నగున వెన్నియో ఫలితములు కలుగును. ఇది చెడు గ్రహాలను మీనుండి తరిమివేయును. స్త్రీలకు బాలురకు అనేక దోషములనుండి విముక్తి ప్రసాదించును. పిల్లలు బాలారిష్టములు పోయి చక్కటి ఆరోగ్యము సౌఖ్యము కలిగి వుందురు.

జయ వశీకరణి అదృష్ట యంత్రము వెల రూ. 2-8-0
వి. పి. చార్జి 0-7-0

హనుమత్ఉపాసి వి.కే.శఠగోపాచ్చారియర్,
హనుమాన్ జ్యోతిషాశ్రమం, తిరుత్తణి,
**S. INDIA.**